తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం,23.04.2024 పేజీలు : 08
Follow :

ఎంపీ స్థానాలకు సోమవారం కూడా నామినేషన్ల సందడి కొనసాగింది. కరీంనగర్ లోక్ సభ స్థానానికి పోటీ చేసేందుకు 13 మంది నామపత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారిపమేలా సత్పతికి కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు నామినేషన్ దాఖలు చేశారు. మంత్రి పొన్నం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూర్, చొప్పదండి , ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం పాల్గొన్నారు.
- కరీంనగర్ బ్యూరో (జనంసాక్షి) :



నామినేషన్ల సందడి..



జహీరాబాద్ స్థానానికి బీజేపీ అభ్యర్థిగా బీబీ పాటిల్ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి వల్లూరు కాంత్రికి నామినేషన్ అందజేశారు. ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి అరుణ తారలు పాల్గొన్నారు. అనంతరం పీఎస్సార్ గార్డెన్ లో సమావేశం నిర్వహించారు. గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ కేంద్ర వాణిజ్యం సంక్షేమ శాఖ మంత్రి పియుష్ గోయల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. - బిచ్చుంద(జనంసాక్షి)

# ప్రాణాలు తీస్తున్నాయ్..



## బరితెగిస్తున్న లోన్‌యాప్‌లు

- రుణాల రికవరీ పేరుతో తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న వైనం
- వారి వేధింపులు తాళలేక ఆత్మహత్యలు చేసుకున్న బాధితులు
- ఆర్‌బిఐ నిబంధనలకు విరుద్ధంగా యధేచ్ఛగా దందాలు
- నిషేధించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు

**గోదావరిఖని, ఏప్రిల్ 21, (జనంసాక్షి) :** క్షణాల్లో రుణాలిస్తామంటూ అప్పుల ఊబిలోకి దింపి..రుణగ్రహీతల మానవప్రాణాలతో చెలగాట మాడుతూ.. అమాయకులను ఆత్మహత్యలకు ప్రేరేపిస్తున్న ఆన్‌లైన్ రుణ యాప్‌లపై తక్షణమే నిషేధం విధించి, వాటి నిర్వాహకులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ డిమాండ్ చేశారు.మద్దెల దినేష్ మాట్లాడుతూ ప్రస్తుత ఇంటర్నెట్ యుగంలో యువత జల్సాలకు అలవాటు పడి కొందరు, మరి కొందరు కుటుంబ అవసరాల నిమిత్తం మరి కొందరు ఇలా వివిధ రకాలుగా వివిధ ఆన్లైన్ యాప్ లలో రుణాలు తీసుకొని తిరిగి చెల్లించలేక కొంతమంది, చెల్లించి కొంతమంది వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. అవసరాల నిమిత్తం కొందరు అనేక రకాల ఆన్‌లైన్ యాప్‌ల ద్వారా వారికి వచ్చే ఆదాయం కంటే ఎక్కువగా రుణాలు తీసుకోవడం జరుగుతుంది..తీసుకున్న అప్పును తీర్చలేక వారు పెట్టే టార్చర్ భరించలేక అనేకమంది ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు చూస్తున్నామన్నారు. అన్‌లైన్‌లో నుంచి రుణాలు అందించే వారికి రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనలు ఖచ్చితంగా వర్తిస్తాయని, ఇటీవల కాలంలోని దేశంలో వివిధ రాష్ట్రాలలో యాప్ల ద్వారా అనేక మందికి నగదు రుణాలు తీసుకొని వాటిని తిరిగి చెల్లించే క్రమంలో సంబంధిత యాప్ల యాజమాన్యాలు వారు చేసే వేధింపులు భరించలేక పలువురు ఆత్మహత్యలకు పాల్పడ్డ సంఘటనలు చాలా జరుగుతున్నాయన్నారు. ఇందులో అత్యాఅధిక శాతం యువతే, ఇంకా మధ్య తరగతి ప్రజలు ఉండటం ఆందోళన కలిగిస్తున్న అంశం.అయితే ఆర్బిఐ చట్టం ప్రకారం 1934 లోని సెక్షన్ 45-1 ప్రకారం ఎన్బీఎఫ్‌లకు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలని, తగిన రిజిస్ట్రేషన్ అనంతరమే నిబంధన మేరకు పనిచేయడానికి అనుమతి ఉంటుందని, రిజిస్టర్ కానీ ఏ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు చట్టబద్ధత ఉండదని అలాంటి వాటి మీద పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టవచ్చున్నారు.ప్రస్తుతం చాలామంది ఈ ఆన్‌లైన్ యాప్‌లు అధిక శాతం ఆర్బిఐలో నమోదు కానివి ఉన్నాయని, వారికి రుణాలు అందించే అధికారం లేనప్పటికీని విషయం తెలవక చాలామంది బాధితులు అలాంటి యాప్స్‌లో లోన్లు తీసుకొని మోసపోతున్నారన్నారు.ఈ యాప్‌లో అధికంగా చైనీస్ యాప్లే ఉన్నాయి. వాటిని రిజిస్టర్ అయిన చిరునామా గాని సరైన మొబైల్ నెంబరు గాని ఇవ్వరు, వివరాలు ఉండవు, ఫోన్ ద్వారానే సమాచారాన్ని డేటాను మ్యాప్ నిర్వాహకులు తెలుసుకుంటారు.ఈ యాప్ల యూజర్లు ఇచ్చిన పూర్వకంగా లేని రూపంలో తమ కాంటాక్ట్ నంబర్లు, ఫోటోలు, వీడియోలు, సోషల్ మీడియాలో, సమాచారం ఇతర వ్యక్తిగత సున్నిత అంశాలను తమకు తెలియకుండానే అందిస్తారు.యాప్‌ల ద్వారా తీసుకున్న రుణాలను చెల్లించని బాధితులను వేధించేందుకు ఈ సమాచారాన్ని రుణాలు అందించే యాప్ల నిర్వహకులు దుర్వినియోగం చేస్తారు అన్నారు.యాప్ రుణాల మోసపూరి తంగా ఈ నేపథ్యంలో రుణాలు స్వీకరించే సమయంలో ఏ విధమైన షరతులు అంగీకరిం చకుండా ఉండడం మంచిది. ముఖ్యంగా మీ వ్యక్తిగత వివరాలు..బ్యాంకు వివరాలు ఎట్టి పరిస్థితుల్లో అందజేయకూడదు, ఇంటర్నెట్లో లభించే పలు రుణాలు అందించే యాప్లు మోసపూరితమైనవి, ఆర్బిఐ గుర్తింపు లేని యాప్ల ద్వారా రుణ ఆధారిత దరఖాస్తులను డౌన్లోడ్ చేసుకోకూడదు. ఈ యాప్ ద్వారా అందించే రుణాలు వడ్డీ రేట్లు రోజుకు ఒక శాతం వరకు ఉంటాయి.ఇది సాధారణంగా బ్యాంకులకు లేదా ఎన్‌ఎఫ్‌బిసి రిజిస్టర్ అయిన సంస్థలను ఇచ్చే రుణం వడ్డీల కన్నా అదికంగా ఉంటాయి.రుణ బాధితులు సకాలంలో చెల్లించని పరిస్థితిలో ఈ వడ్డీ మొత్తం రెట్టింపు లేదా మూడు అంతలై రుణ



వలయంలో చెప్పుకుంటారు. దీంతో రుణాలు చెల్లించని రుణ గ్రహతలు తిరిగి చెల్లించమని బెదిరించడం, మీ వ్యక్తిగత ఫోటోలు మీ కాంటాక్ట్‌లో ఉన్నవాళ్ళకి పంపిస్తామని బ్లాక్మెయిల్ చేయడంలో పాటు ఆన్‌లైన్ వేధింపులు ఈ యాప్ ద్వారా నిర్వాహకుడు పాల్పడుతూ ఉంటారు. రుణాలను చెల్లించనట్లయితే క్రిమినల్ కేసులు బుక్ చేయడం జరుగుతుందని, రుణమాన్నించే యాప్లు బెదిరించే అవకాశం ఉంటుంది, ఇలాంటి పరిస్థితులు ఎదురైతే సంబంధిత బాధితులు వెంటనే సైబర్ క్రైమ్, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయవలసిన అవసరం ఉంటుంది. ఇంకా జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలి. ఇలాంటి లోన్ యాప్ పట్ల అవగాహన కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వాలపైన, సైబర్ క్రైమ్ పోలీసుల పైన ఉందని అన్నారు.లోన్ రికవరీ ఏజెంట్ మిమ్మల్ని వేధిస్తున్నట్లయితే, పరిస్థితిని నిర్వహించడానికి అనేక నిబంధనలు ఉన్నాయి.ఇండియన్ పీనల్ కోడ్, 1860, సెక్షన్ 506 (నేరమైన బెదిరింపులకు సంబంధించి), డిఫాల్టర్ రికవరీ ఏజెంట్,రికవరీ ఆఫీస్‌కి వ్యతిరేకంగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి అనుమతిస్తుందన్నారు.ఆన్‌లైన్ లోన్ యాప్స్ ద్వారా రుణాలు తీసుకుని ఇబ్బంది పడి ఇప్పటికే తెలంగాణలో పలువురు ఆత్మహత్యలకు పాల్పడం బాధాకరం, ఇప్పటికే గోదావరిఖనిలోనే ముగ్గురు నలుగురు వీటి బారిన పడి ఆత్మహత్యలకు పాల్పడటం దురదృష్టకరమని, ఇలాంటి వాటి జోలికి పోకుండా ఉండాలని దినేష్ ప్రజలకు, యువతకు సూచించారు.

# రాహులే ప్రధాని

## మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ఆశాభావం



**మంథని, (జనంసాక్షి ) :** రాహుల్ గాంధీని భారత ప్రధానిగా చేయడం లక్ష్యమని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం ఆదిలాబాద్ లో లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ ఆత్రం సుగుణ కుమారికి మద్దతుగా నిర్వహించిన బహి రంగ సభలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని ప్రసం గించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, ప్రధాని మోదీ వారి పదేళ్ల పాలనలో దేశ ప్రజలకు చేసింది శూన్యమని విమర్శించారు. ఆత్రం సుగుణ కుమారిని భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించే రాహుల్ గాంధీకి అండగా నిలిచేలా చూడాలని ప్రజలను కోరారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి అధికారంలోకి వస్తేనే పేద, బడుగు, బలహీన అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని చోట్ల చేత గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# అవార్డు..



మంథనిలో డ్యూటీ చేస్తున్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ వంశీధర్ రెడ్డి, పైలట్ హబీబ్ రా ష్ట్రస్థాయి అత్యుత్తమ అత్యవసర వైద్య సేవ అవార్డును జీవీకే ఈఎంఆర్ఐ తెలంగాణ హెడ్ సిఓఓ ఖలీద్, డైరెక్టర్ వెంకటేశం చేతుల మీదుగా అందుకున్నారు. జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సలీం జిల్లా ఇన్చార్జి కుమారస్వామి, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు సలీంకి కూడా ఉత్తమ ప్రోగ్రామింగ్ మేనేజర్‌గా అవార్డు దక్కింది.
- మంథని(జనంసాక్షి) :

## కొనుగోళ్ల వేగవంతం చేయాలి



ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలని, తూకంలో ఎలాంటి తేడా రాకూడదని జిల్లా అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుంటూ రోజువారి సమీక్షిస్తున్నదని అన్నారు.అకాల వర్షాల పట్ల అప్రమత్తం ఉంటూ ధాన్యం తడవకుండా ఎత్తు పల్లాలపై ఉంచుకొని,టార్పాలిన్ లు కప్పాలని సూచించారు. .సోమవారం కామారెడ్డి మండలం క్యాసంప ల్లిలోని కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ధాన్యంలో తేమ శాతాన్ని పరిశిలించి ప్రమాణాలకు లోబడి ఉండడంపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ నిత్యానందం, డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.
- కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి)

# వలస నీలయ్యకు ఘన సన్మానం



**సుల్తానాబాద్,ఏప్రిల్ 22(జనంసాక్షి):** పూసాల గ్రామములో భూలక్ష్మి బొడ్రాయి సహిత మహాలక్ష్మి విగ్రహ ప్రతిష్టాపన జరిగిన సందర్భంగా పూసాల గ్రామానికి చెందిన పద్మశాలి కుల బాంధవుడు వలస నీలయ్య తల్లి తండ్రుల అయిన టువంటి , వలస కాంతమ్మ-వీరేశం ల జ్ఞాపకార్థం ఒక లక్ష 20 వేల ఖర్చుతో బొడ్రాయి మహాలక్ష్మి భూలక్ష్మి విగ్రహాలు ఫ్లాట్ ఫారం గ్రానైట్ తో నిర్మాణము చేసినవలస నీలయ్యను సోమవారం పద్మశాలి సంఘం పూసాల కుల బంధువులందరూ, వలస నీలయ్యను శాలువా పూలమాలతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో,వలస భాస్కర్, పెగడ ఆంజనేయులు,పెగడ కిషన్, ప్రభాకర్,వలస రాజమౌళి, నల్ల ప్రసాద్ ,నల్ల వెంకన్న ,వడ్నాల శ్రీనివాస్ ,వడ్నాల రమేష్ ,గుండేడి జగన్ కండక్టర్ శంకరయ్య, మెరుగు శంకరయ్య, ఎలగం శ్రీనివాస్ ,ఎలగం అంజయ్య, వలస వెంకన్న మరియు పూసల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గడ్డం వంశీని భారీ మెజార్టీతో గెలిపించండి

## ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్యామ్ సుందర్



**సుల్తానాబాద్,ఏప్రిల్ 22(జనం సాక్షి):** పెద్ద పల్లి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలి పించాలని ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు న్యతరి శ్యాంసుందర్ పిలుపు నిచ్చారు. సోమవారం ఎలిగేడు మండల కేంద్రం మధుర ఫంక్షన్ హాల్లో జరిగిన ఎన్నికల ప్రచార సభకు హాజరై శ్యాంసుందర్ మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల నిరుపేదల పార్టీ అని కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా నిలిచిందని కాక వారసునిగా గడ్డం వంశీకృష్ణ యువ నాయకునిగా మన ముందుకు రావడం ఆనందంగా ఉందని గడ్డం వంశీకృష్ణ భారీ మెజార్టీతో గెలుస్తారని శ్యాంసుందర్ ఆశా భావాన్ని వ్యక్తం చేశారు.

# ధర్మ సమాజ్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా మంద రమేష్ నామినేషన్



**పెద్దపల్లి,ఏప్రిల్ 22(జనం సాక్షి):** ధర్మ సమాజ్ పార్టీ పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థిగా మంద రమేష్ సోమవారం తన నామినేషన్ పత్రాలను జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ కు అందజేశారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి మంద రమేష్ మాట్లా డుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ధర్మం వైపు వెళ్తున్న ధర్మ సమాజ్ పార్టీని ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కనకం ,నాయకులు ఆవునూరి సతీష్ తోపాటు ఏదుళ్ళ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్



**సుల్తానాబాద్,ఏప్రిల్ 22(జనం సాక్షి) :** సుల్తానాబాద్ కొనుగోలు కేంద్రాన్ని సోమవారం అదనపు కలెక్టర్ జివిఆర్ శ్యాం ప్రసాద్ లాల్ సందర్శిం చారు.పలువురు రైతులు పలు సమస్యలపై అదనపు కలెక్టర్కు విన్నవించుకున్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ అకాల వర్షాల పట్ల జాగ్రత్తగా ఉండాలని రైతులకు టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సీఈవో బూరుగు సంతోష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా

## ఎన్నికల ప్రచార సభలో పెద్దపల్లి కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ



**సుల్తానాబాద్,ఏప్రిల్ 22(జనంసాక్షి) :** తాను పార్లమెంటు సభ్యునిగా గెలిచిన వెంటనే స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అధిక ప్రాధాన్యత నిస్తానని పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు సోమవారం ఎలిగేడు మండల కేంద్రంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో మధుర ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఇతర ఎమ్మెల్యేల ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలతో పెద్దపల్లి పార్లమెంటును మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానన్నారు. పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం మా తాతగారైన వెంకటస్వామి నాన్న వివేక్ వెంకటస్వామి గతంలో ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఈసారి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కోరారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమలను ఏర్పాటు చేస్తానని స్థానికులకే ఉపాధి అవకాశాలు కల్పిస్తానని ఇప్పటికీ దాదాపు 500 మందికి తాను ఉద్యోగ అవకాశాలు కల్పించానన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ గడ్డం వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించి తమ సత్తా చాటాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ రాష్ట్ర నాయకులు దుగ్యాల సంతోష్ రావు, సామ రాజేశ్వర్ రెడ్డి ,మినుపాల ప్రకాష్ రావు ,అంతటి అన్నయ్య గౌడ్ ,దన్ నాయక్ దామోదర్ రావు ,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు న్యాతరి శ్యాంసుందర్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అక్బర్ అలీ ,మాజీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కల్వల శ్రీనివాస్ ,సయ్యద్ ,మస్రత్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి నామినేషన్‌కు తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 22, (జనంసాక్షి):** కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు నామి నేషన్ వేస్తున్న సందర్భంగా సోమవారం ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సుమారు 400 మంది కరీంనగర్‌కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డి, మెండే శ్రీనివాస్ యాదవ్, గుండాడి రాంరెడ్డి, సూడిది రాజేందర్, బానోత్ రాజునాయక్, మాజీ జెడ్పిటిసి ఏలూరి రాజయ్య, దత్తాత్రే గౌడు, మాజీ వైస్ ఎంపిపి సింగిరెడ్డి బాల్ రెడ్డి, ఎడ్ల రాజ్ కుమార్, బండారి బాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, మందాటి దేవేందర్ యాదవ్, గుండాడి రాంరెడ్డి, సిరిపురం మహేందర్, కదిరే బాలకిషన్ గౌడ్, చెట్కూరి బాలా గౌడ్, అంజిరెడ్డి, మద్దుల శ్రీపాల్ రెడ్డి, అంతేర్పుల కనకరాజు, రాంచందర్ నాయక్, దొమ్మాటి రాజు, మహిళా కాంగ్రెస్ నాయకులు బుర్క జ్యోతి, గన్న శోభా రెడ్డి, సోషల్ మీడియా ప్రతినిధి బీపేట రాజ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 22, (జనంసాక్షి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాగట్లపల్లి గ్రామంలో నెతైట్ల చిన్న మల్లయ్య ఇటీవల మృతిచెందగా ఆ కుటుంబాన్ని సోమవారం జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామి ఇచ్చా రు. జడ్పిటిసి వెంట సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గుల్లపల్లి నరసింహారెడ్డి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# కెసిఆర్ కాలనిలో ఉచిత కంటి వైద్య శిభిరం



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 22, (జనంసాక్షి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూం, కేసీఆర్ కాలనీలో సోమవారం అశ్విని ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిభిరంలో ఖరీదైన వైద్యం చేసుకోలేని 40 మందికి కంటి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా అశ్విని ఆసుపత్రి నిర్వహకులు డాక్టర్ జి. సత్యనారాయణ స్వామి, డాక్టర్ అభినయ్‌లు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూంలలో నిరుపేద ప్రజలు నివసించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఇండ్లలో నివసిస్తున్న ఈ నిరుపేదలు కూలీ పనులు చేసుకుంటూ నివసించడం జరుగుతుందన్నారు. ఖరీదైన వైద్యం చేసుకోలేక పట్టణాలకు వెళ్లి వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్నందున కంప్యూటర్ ద్వారా ఉచిత కంటి శిభిరం నిర్వహించడం జరిగిందన్నారు. 40 మందిని పరీక్షించగా 15 మందికి ఆపరేషన్ అవసరం పడుతుందన్నారు. వారందరికి ఉచితంగా అశ్విని ఆసుపత్రిలో సర్జరీ చేయడం జరుగుతుందన్నారు. అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులు కూడా పంపిణి చేయడం జరిగిందని డాక్టర్ జి. సత్యనారాయణస్వామి, డాక్టర్ అభినయ్‌లు తెలిపారు.

# బీజేపీ మతోన్మాద పాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

## సీపీఐ (ఎంఎల్) పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభలో జిల్లా కార్యదర్శి రాజన్న పిలుపు



**గోదావరిఖని, ఏప్రిల్ 22, (జనంసాక్షి) :** సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర,రాష్ట్ర పిలుపులో భాగంగా పార్టీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విఐ లెనిన్ 154వ జయంతి, సిపిఐ (ఎంఎల్) పార్టీ 55వ ఆవిర్భావ సభను ఘనంగా నిర్వహించారు. ముందుగా దోపిడీ వ్యవస్థను నిర్మూలించి నూతన ప్రజాస్వామిక విప్లవానికి విరోచితంగా పోరాడుతూ అసువులు బాసిన అమర వీరయోదులకు, విఐ లెనిన్‌కు సంతాప సూచికంగా ఎర్రజెండా ఎగురవేసి 2 నిమిషాలు మౌనం పాటించి విప్లవ జోహార్లు అర్పించారు.అనంతరం జరిగిన సభలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కే.రాజన్న ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మార్బిస్టు మహోపాధ్యాయులు, ప్రపంచ పీడిత ప్రజల విముక్తి మార్గ నిర్దేశకుడు విఐ లెనిన్ 22-04-1870లో జన్మించి, 21-01-1924 అసువులు బాసారని ఈ మహావీరుని జయంతి పురస్కరించుకొని, అలాగే 22 ఏప్రిల్, 1969న సీపీఐ, సీపీఎం పార్టీలు అనుసరించిన నయా రివిజనిష్టు విధానాలను తిరస్కరించి చంద్ర పుల్లారెడ్డి, చారుమజుందార్,తరిమిల నాగిరెడ్డి, దేవులపల్లి నాయకత్వంలో సిపిఐ (ఎంఎల్) పార్టీ ఆవిర్భావించందని, నాటి నుండి నేటి వరకు దేశంలో తరిమెల నాగిరెడ్డి, చంద్ర పుల్లారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, చారు మజుందార్, సత్యనారాయణ సింగ్,పొట్ల రామనరసయ్య, నీలం రామచంద్రయ్య, పైలవాసుదేవరావు, రాయల సుభాష్‌చంద్రబోస్, ఎల్లన్న, లింగన్న లాంటి ఎంతోమంది అమర వీరులు తన ప్రాణాలను పణంగా పెట్టి పీడిత తాడిత ప్రజల కోసం దున్నే వాడికే భూమి నినాదంతో లక్షలాది ఎకరాలు పేద ప్రజలకు పంచడం జరిగిందన్నారు.ఆ వీరుల స్ఫూర్తితో ఈ దేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించటానికి దేశంలో విప్లవ పార్టీలు ఐక్యత అవసరమన్నారు.ఈ దేశంలో మతోన్మాద బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం 400 సీట్లు సాధిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని అంటున్న నరేంద్ర మోడీ ప్రభుత్వ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు.ఈ దేశానికి బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రమాదకరమని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని చిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఈ.నరేష్ అధ్యక్షత వహించగా పార్టీ జిల్లా నాయకులు చిలుక శంకర్,జిల్లా అధ్యక్షురాలు కే జ్యోతి, పార్టీ నాయకులు ఎం.దుర్గయ్య, బి.బుచ్చయ్య, ఎం.కొమరయ్య, ఎడ్ల రవికుమార్, డి.రాజేశం, పి.మొండయ్య, గుండు రాజన్న, ఐ.సాంబయ్య, గొట్టె వెంకన్న, పయ్యావుల శ్రీకాంత్, డి.రవీందర్, అర్.రాయమల్లు, యు.సంబయ్య, సదానందం, గొట్టె శంకర్, అరుణోదయ కళాకారులు సిహెచ్ అబేద్నెగో, కాసర్ల మల్లేశం, కాంపెల్లి మల్లేశం, జనగామ రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

## అహ్వానించిన మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్



**గోదావరిఖని, ఏప్రిల్ 22, (జనంసాక్షి) :** లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్‌లో కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, జాగిర్ధర్ నజీముద్దీన్,ముబీన్, అడ్వకేట్ తాజ్, యూత్ కాంగ్రెస్ నజీమ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ ముస్లిం మైనార్టీ అధికార ప్రతినిధి ఎండి హఫీజ్ ఉద్దీన్ వారితో పాటు 100 మందిని కాంగ్రెస్ పార్టీలోకి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వారి చేతులమీదుగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.36వ డివిజన్‌లోని బీఆర్ఎస్, బీజేపీ పలువురు నాయకులు కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, పార్టీ ముస్లిమ్స్ మైనారిటీ అధికార ప్రతినిధి ఎండీ హఫీజుద్దీన్, జగిర్దర్, నాజిముద్దీన్, ముబీన్, తాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి 100 మందికి కండువాలు కప్పి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపిన రామగుండం శాసనసభ్యులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మక్కాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారటీలలో 4 పథకాలు అమలయ్యాని ఎలక్షన్ కోడ్ తర్వాత మరిన్ని పథకాలతో పాటు అనేక సంక్షేమ పథకాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ పాటు పడుతుందన్నారు. మే 13 తేదీన జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వివేక్ వెంకటస్వామి తనయుడు గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో ప్రతి కార్యకర్త, ప్రజలు గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి అవకాశవాద రాజకీయాలను ఓడిద్దాం

## మతతత్వ రాజకీయాలను కొనసాగిస్తున్న మోడీకి బుద్ధి చెబుదాం

## సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు నంది రామయ్య పిలుపు

## మహత్తర మార్క్సిస్టు-వ్లదిమీర్ ఇల్యిచ్ ఉల్యనోవ్ లెనిన్ 154వ జయంతి




**గోదావరిఖని, ఏప్రిల్ 22, (జనం సాక్షి) :** రామగుండం ఇఫ్టూ కార్యాలయంలో లెనిన్ జయంతి.. కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భాసభ ప్రజా పంథా జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు.ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించి ర్యాలీ చేపట్టారు.ఈ సభకు ముఖ్యఅతిథులుగా సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా మాస్ లైన్ రాష్ట్ర నాయకులు నంది రామన్న హాజరై మాట్లాడుతూ మార్క్స్, ఏంగెల్స్ సిద్ధాంతాన్ని అత్యంత ప్రతిభావంతంగా ఆచరణకు జోడించి, ప్రపంచంలో తొలి సోషలిస్టు విప్లవం సాధించిన మహానేత లెనిన్ ప్రతిభ బహుముఖమైనది.ఆయన సిద్ధాంతవేత్త, మార్క్స్, ఎంగెల్స్ సిద్ధాంతాన్ని సామ్రాజ్యవాద దశలోని పెట్టుబడిదారీ యుగానికి అనువర్తించేట్లుగా పరిపుష్టం చేశాడు.అందుకే మార్క్సిజం ఈ యుగంలో మార్క్సిజం-లెనినిజం అయింది. ఆయన గొప్ప ఆర్గనైజర్ రష్యన్ కార్మికవర్గాన్ని, రష్యన్ శ్రామికవర్గంలోని ఇతర ప్రజానీకాన్ని ఆర్గనైజ్‌చేసి రష్యాలో సోషలిస్టు విప్లవానికి సారథ్యం వహించాడు .అయనో మహత్తర విశ్లేషకుడు, నిర్దిష్ట పరిస్థితులకు నిర్దిష్ట విశ్లేషణ చేయడం ఎలాగో నేర్పించాడు.ప్రపంచంలోనూ, రష్యా విప్లవంలోనూ ప్రతి సందర్భంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణమైన విశ్లేషణ చేయడం ద్వారా విప్లవాన్ని సాధించడమే కాదు..ఆ విశ్లేషణలను ఆయన గ్రంథ రూపంలో మనకు అందించాడు.నేటికీ అవి విప్లవకారులకు కరదీపికలే. అన్నిటికీ మించి లెనిన్ గొప్ప ఎడ్యుకేటర్: విప్లవ సిద్ధాంతం లేనిదే విప్లవోద్యమం లేదంటాడాయన. విప్లవ సిద్ధాంతం ప్రజల పరమైనప్పుడే అది భౌతిక శక్తిగా మారుతుంది.సిద్ధాంతాన్ని ప్రజలపరం చేయాలంటే వారిని బయటినుండి ఎడ్యుకేట్ చేయాలి .ఈ కళలో బహుశా లెనిన్‌కు ఎవరూ సాటిరారు. విప్లవోద్యమంలోకి వచ్చిన తరువాత ఆయన ప్రజాబాహుల్యానికి బోధించాల్సిన అవసరాన్ని తెలుసుకున్నాడు. అందుకే సులభంగా బోధించే పద్ధతులకు కూడా పదునుపెట్టాడు. దేశంలో మతత్వ రాజకీయాల తోటి ఊరేగుతున్న మోడీకి బుద్ధి చెప్పాలి. .ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేట్ పెట్టుబడి దారులకు అప్పగిస్తున్న ప్రజలు ఆకలితో నిరుద్యోగంతో కార్మికులు వేతనాలు లేకుండా ఆర్థిక స్థితి దిగజారి పోతుంటే రిలయన్స్, అంబానీ ఆధారిలే మాత్రం 1000 కోట్ల రూపాయల ఎలా పెరుగుతున్నాయో మోడీ చెప్పాలి.ఉద్యోగాలు ఇవ్వకుండా ఇచ్చిన హామీలు ఇవ్వకు నెరవేర్చకుండా రైతులు ధర్నా చేస్తే పట్టించుకోకుండా కేవలం కుల,మత పేరుతోటి ఓట్లు దోచుకోవాలనే కుట్ర చేస్తున్నాడు.మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని కూడా మారుస్తామని బిజెపి నాయకత్వం బహిరంగంగానే చెబుతున్నది.ప్రజలకు కావాల్సిన అవసరాలు తీర్చకుండా కేవలం గుళ్ళు గోపురాలు కట్టిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారు.ఈ విషయాలు ప్రజలు గమనించవలసిన అవసరం ఉంది. మరోసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలు బానిసలుగా పని చేయవలసిన అవసరం ఏర్పడుతుందని వారు అన్నారు. అందుకే ఇప్పుడు జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ బిజెపి పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణరెడ్డి, జిల్లా నాయకులు గుమ్మడి వెంకన్న, గూడూరు వైకుంఠం,మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్, ఆడేపు శంకరన్నట్టే తిరుపతి, తుళ్ల శంకర్, మార్త రాధక్క, రమాదేవి, మాటేటి పోషం, వేముల లక్ష్మణ్ పాల్గొన్నారు.

# బొడ్రాయి ప్రతిష్ట పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న దుద్దిల్ల శ్రీను బాబు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి మంథని మండలంలోని లక్ష్మీపూర్ గ్రామములో శ్రీ భూ లక్ష్మీ శ్రీ మహాలక్ష్మి బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో సోమవారం ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి సోదరుడు దుద్దిల్ల శ్రీను బాబు పాల్గొని పూజలు చేశారు. మంథని ప్రజలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఆనందాలతో సుభిక్షంగా ఉండాలని శ్రీను బాబు అన్నారు. భూలక్ష్మి, మహాలక్ష్మి బొడ్రాయి తల్లుల దీవెనలు ప్రజల పైన నిండుగా ఉండాలన్నారు.

# ఓటు హక్కు ప్రాముఖ్యత పై గ్రామస్తులకు అవగాహన



**ముత్తారం (జనంసాక్షి )**ముత్తారం మండలం ఓడేడ్ గ్రామాలలో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యత మౌలిక సదుపాయాల కల్పన, పరిసరాల పరిశుభ్రత భేటీ బచావో భేటీ పడవో ల పైన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల తో అవగాహన కల్పించారు. సోమవారం రోజున ఓడేడ్ గ్రామంలో కళాకారులు ఆట పాట ద్వారా గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ జనగామ రాజనర్సు, ఇదనూరి పద్మ, బుర్ర శంకర్ గౌడ్, కొండ్రా వెంకన్న గౌడ్, సలెంద్ర రాజన్న, చిన్న రమ, దికొండ శ్రావణ్, కన్నూరి రేణుక తోపాటు తదితరులు పాల్గొన్నారు

# ఆహ్వాన పత్రాన్ని కేటీఆర్ కు అందించిన మెరుగు రాజేశం గౌడ్

**ముస్తాబాద్ ఏప్రిల్ 22 ( జనం సాక్షి)**ముస్తాబాద్ మండల మోహినికుంట గ్రామంలో నిర్వహించే ఈనెల 30 వ తేదీన ఎల్లమ్మ సిద్ధోగానికి రావాల్సిందిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ గారిని సిరిసిల్ల తెలంగాణ భవన్ లో కలిసి ఆహ్వానపత్రాన్ని అందజేసిన ,పోతుగల్ ప్యాక్స్ వైస్ ఛైర్మన్ మెరుగు రాజేశం గౌడ్, గౌడ సంఘం పెద్దలు మెరుగు శ్రీనివాస్ గౌడ్,రఘుపతి గౌడ్, మెరుగు చంద్రలోక్ యాదగిరి గౌడ్, మోతె కిషన్ గౌడ్, మోతె బాల్ రాజు గౌడ్, కల్వకుంట్ల గోపాలరావు.వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నరాయనోజు సతీష్ , రాజేశం యాదవ్ తదితరులు

## పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి సోమవారం 14 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు



**పెద్దపల్లి,ఏప్రిల్ 22(జనంసాక్షి) :** 02-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంటు స్థానానికి సోమవారం 14 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు.స్వతంత్ర అభ్యర్థులుగా దుర్గం సమ్మయ్య, అక్కపాక తిరుపతి (రెండవ సెట్) , ఆర్నకొండ రాజు, గద్దం మారుతి, రాముల కార్తీక్ , జుమ్మిడి గోపాల్, అంబాల మహేందర్ , జనగామ నరేష్ , ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్ , జాడి ప్రేమ్ సాగర్ (రెండవ సెట్) , దాగం సుధా రాణి , ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా మంద రమేష్ తలా ఒక సెట్ దాఖలు చేసారని, అదేవిధంగా స్వతంత్ర అభ్యర్థులు గద్దల వినయ్ కుమార్, బొట్ల చంద్రయ్య లు తలా రెండు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారని, ఇప్పటి వరకు నాలుగు రోజులు కలుపుకొని ఇరవై ఐదు మంది అభ్యర్థులు మొత్తంగా 31 సెట్ల నామినేషన్ లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

## స్నేహితుడికి అండగా నిలిచిన పూర్వవిద్యార్థులు



**ముత్తారం జనంసాక్షి/**ముత్తారం మండల కేంద్రానికి గ్రామానికి చెందిన సముద్రాల రాజ్ కుమార్ భార్య కోమలత ఇటీవల గుండె పోటుతో మృతి చెందగా స్నేహితుని భార్య దశ దినకర్మ కార్యక్ర మానికి హాజరై మృతురాలి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్ళు అర్పి ంచారు. స్నేహితుడికి ఖర్చుల కోసం 2005 బ్యాచ్ చెందిన తరగతి పూర్వ విద్యా ర్థులు12500 రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు.సోమవారం రోజున స్నేహితుడి ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో అనిత రెడ్డి, రజిత రెడ్డి,డి. కమలాకర్, అల్లం దేవేందర్ రెడ్డి, ఇట్టం వెంకటేష్,తోపాటు తదితరులు పాల్గొన్నారు

## సేవ శిరోమణి అవార్డు అందుకున్న జబ్బార్ ఖాన్



**కమాన్ పూర్, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్ కు సేవ శిరోమణి అవా ర్డు ను అందజేశారు. శ్రీ క్రోధి నామ సంవత్సరాది పురస్కరి ంచుకొని వెలుగు సామాజిక సంస్థ సోమవారం దుర్గా నగర్ లో ఒక ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జాతీయస్థాయి ఉగాది పురస్కా రాలు 2024 అవార్డును అందజేశారు. జబ్బార్ ఖాన్ ను శాలువాతో సత్కరించి మేమంటూ అందజేసి ప్రశంసా పత్రాన్ని అప్పగించారు. ఈ అవార్డును సింగరేణి ఆర్జీవన్ జిఎం చింతల శ్రీనివాస్ నక్షత్ర డెవలపర్స్ చైర్మన్లు కంపాటి అనిల్ చిర్ర రాజు లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ కజంపురం రాజేందర్ గౌరవ అధ్యక్షుడు పెద్దంపేట శంకర్ గౌడ్ తో పాటు సురభి శ్రీధర్ సిహెచ్ కిషన్ రావు లో ఈ అవార్డును అందజేశారు. కాగా జబ్బార్ ఖాన్ పలు సేవా కార్యక్రమాలతో పాటు పాత్రికేయ రంగంలో వివిధ వార్తలను రాయడంతో ఆయనకు ఈ అవార్డును అందజేశారు. తనను గుర్తించిఅవార్డు అందజేసిన సురభి శ్రీధర్ కు జబ్బార్ ఖాన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ ను సన్మానించిన చికోడు గీత కార్మికులు




**ముస్తాబాద్ ఏప్రిల్ 22 ( జనం సాక్షి)** ముస్తాబాద్ మండల చికోడు గ్రామానికి చెందిన గీత కార్మికులు, ఎల్లారెడ్డిపేట్ నూతన ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. శాలువతో ఘనంగా సన్మానించారు వారితో గీత కార్మికుల యొక్క సంక్షేమం గురించి చర్చించడం జరిగింది. కలిసిన వారిలో చీకోడు గౌడ సంఘం అధ్యక్షులు గున్నాల గణేష్ గౌడ్ మరియు వెంకట్ రాములు గౌడ్,మండల గౌడ సంఘం ఉపాధ్యక్షులు వెంకటస్వామి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పరుశురాములు గౌడ్, రాజ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాలకు ఆకర్షితులై ఏఐఎస్ఎఫ్ లో చేరిన ఎస్ఎఫ్ఐ నాయకులు

### కండువకప్పి ఆహ్వానించిన ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రేణుకుంట్ల ప్రీతం




**ముత్తారం( జనంసాక్షి )**అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్ ) చేస్తున్నటువంటి ఉద్యమాలకు ,పోరాటాలకు ఆకర్షితులై ఏఐఎస్ఎఫ్ లో చేరిన ఎస్ఎఫ్ఐ నాయకులకు ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రేణుకుంట్ల ప్రీతం కండువా కప్పి ఏఐఎస్ఎఫ్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘం గా 1936 ఆగస్టు 12న అఖిల భారత విద్యార్థి సమాఖ్య పురుడోసుకున్నదని, స్వాతంత్ర ఉద్యమంలో కూడా చురుకైన పాత్ర పోషించి, ఎన్నో ప్రాణ త్యాగాలను చేసినటువంటి ఒకే ఒక్క విద్యార్థి సంఘం ఏదైనా ఉందంటే అది ఒక్క అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) అని ఆయన అన్నారు .నాటి నుండి నేటి వరకు విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం, నిత్యం కృషి చేస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. "చదువుతూ పోరాడు - చదువుకై పోరాడు" అనే నినాదంతో నేటి విద్యార్థిలోకం విద్య ప్రైవేటీకరణ- కాషాయీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా పార్టీ లో విద్యార్థి నాయకులతో నూతన కమిటీలలో ముత్తారం,మండల కన్వీనర్ గా ఎడవేనా కౌశిక్ ని ముత్తారం మండల అధ్యక్షుడిగా %డ%కార్యదర్శులు మేదరి కుమార్, కార్యదర్శిగా మామిడాల సిద్ధార్థ, ఉపాధ్యక్షులుగా మడిగే సాయికుమార్, కోశాధికారి నరేంద్ర విగ్నేష్, సహాయ కార్యదర్శిగా సొల్లు సృజన్, కౌన్సిల్ కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అభిరామ్ ,సాయి మణిదీప్ ,సుజల్ ,అజయ్ ,వినోద్ ,రవివర్మ ,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయన చూపు సజీవం

### నేత్రానం చేసిన సింగరేణి మాజీ కార్మికుడు

### సదాశయ ఫౌండేషన్ఆద్వర్యంలో నేత్రాల సేకరణ



**గోదావరిఖని, ఏప్రిల్ 22, (జనంసాక్షి):** ఆయన మరణించినా..చూపు మాత్రం సజీవంగానే ఈ లోకాన్ని చూస్తూనే ఉంది.మరో ఇద్దరు అంధు లకు ఆయన వెలుగులు ప్రసాదించారు.గోదావరిఖని తిలక్‌నగర్‌కు చెందిన తాటిపల్లి ఆగయ్య(86) అనే సింగరేణి రిటైర్డ్ కార్మికుడు ఆదివారం రాత్రి అనారోగ్యంతోమృతి చెందాడు. ఆగయ్య నేత్రాలను దానం చేస్తే మరో ఇద్దరికి కంటి చూపు వస్తుందని కుటుంబ సభ్యులకు.. మృతుని బంధువులు కోలేటి భాస్కర్, కైలాసం అవగాహన కల్పించారు. దింతో దుఃఖంలో కూడా ఆగయ్య నేత్రాలను దానం చేయడానికి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు రఘుపతి గౌడ్, బోల్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆగయ్య నేత్రాలను, టెక్నీషియన్ అరిఫ్ సహకారంతో సేకరించి హైదరా బాద్ కు తరలి ంచారు. ఇద్దరు అంధు లకు చూపు ను ప్రసాదిం చడానికి ఆగయ్య నేత్రాలను దానం చేసిన కొడు కు వీరభద్రయ్య, కోడలు శోభారాణి, మనమళ్లు, మనమరాళ్లు విక్రమ్-జ్యోతి, పల్ల య మిని-శ్రీనివాస్, అం బటి కాంచన-సాగర్ ను సదాశయ ఫౌం డేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రావణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, రాష్ట్ర కార్యదర్శి భీష్మాచారి, కే.ఎస్.వాసు, జిల్లా అధ్యక్షుడు ఆరపెల్లి రాజమౌళి, ప్రతినిధులు సానా రామకృష్ణా రెడ్డి, నూక రమేష్, లగిశెట్టి చంద్రమౌళి, అన్నపూర్ణ, బోల్ల చంద్రశేఖర్, రాజమౌళి, నూక రమేష్, చంద్రమౌళి, కే.ఎస్.వాసు, రాములు, కవిత, శశికళ, శారదా, శంకర్ తదితరులు అభినందించారు. సానుభూతిని ప్రకటించారు.

## పదవి విరమణ పొందబోతున్న ప్రధానోపాధ్యాయుడు రాజమల్లును ఘనంగా సన్మానించిన తోటి ఉపాధ్యాయులు



**వీణవంక ఏప్రిల్ 22(జనంసాక్షి)**వీణవంక మండలంలోని బేతిగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న వీణవంక మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన దూడం రాజమల్లు విధులు నిర్వహి ంచి ఈనెల 30 న పదవి విరమణ పొందబోతున్న ప్రధానోపా ధ్యాయుడు దూడం రాజమల్లు ను మాజీ ప్రజాప్రతినిధులు తోటి ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు పూర్వ విద్యార్థులు సోమవారం ఘనంగా పూలమాలతో శాలువాలతో సన్మానించారు. పదవి విరమణ పొందిన తర్వాత రానున్న రోజుల్లో సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆయురారోగ్యాలతో వారు ఉండాలని ఈ సందర్భంగా వీణవంక మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ అన్నారు.ఆయా గ్రామాల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు. ఉపాధ్యాయులు పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోరె సారయ్య.మాజీ ఉప సర్పంచ్ చొప్పరి తిరుపతి.ప్రజా ప్రతినిధులు మాసాడి మాధవరావు.గొట్టుముక్కుల రవీందర్ రావు. ఘన్ముకుల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి.ఉపాధ్యాయులు బండి ప్రభాకర్.భవన ఋషి.ఏలే మధుసూదన్.కేదరీశ్వర్. కొమురెల్లి.శ్రీనివాస్.సునీతా దేవి. తోటి ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు .ఎండి సాహెబ్ హుస్సేన్.ముద్ర శ్రీనివాస్. అంకుస్.ప్రవీణ్ కుమార్.మాదాసి సునీల్. సయ్యద్ దావూద్.ఎండి రజాక్.తాజుద్దీన్. అరుణ్ కుమార్ తోపాటు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వలసవాదులతో అభివృద్ధికి ఆటంకం

**అన్ని వర్గాల ప్రజలను ఆదుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వం**

**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నట్టేట ముంచింది**

**తెలంగాణను సాధించుకొని అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది**

**మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్**



**గోదావరిఖని, ఏప్రిల్ 22, (జనం సాక్షి):** వలసవాదులతో అభివృద్ధికి ఆటంకం కలుగుతు ందని, అలాంటి వారికి ఈ సారి పార్లమెంట్ ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సమావేశానికి ఆయాన ముఖ్య అతిధిగా హాజరయ్యారు.అనంతరం కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అన్ని వర్గాల ప్రజలను ఆదుకొని ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి యొక్క అభివృద్ధికి కృషి చేసిందన్నారు.అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా ప్రజలను నట్టేట ముంచిందని విమర్శించారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణను అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని తెలిపారు. రైతులకు రుణమాఫీ, రైతుబంధు ఇవ్వకుండాకాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత కొత్త మండలాలు, నియోజకవర్గాలు, కొత్త జిల్లాలు ఏర్పాటు చేసుకొని ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు .అలాగే ఎన్నికల సమయంలో ప్రజలను ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ఇది ఇలా ఉంటే నష్టపోయిన రైతులను పెద్దపల్లి ఎమ్మెల్యే ఒక్కసారి అయిన కలిసి వారికీ మద్దతు తెలిపారా.. ఎండిపోయిన పంటలను పరిశీలించారా అని ప్రశ్నించారు.బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ తెలంగాణను ఎంతో అభివృద్ధి చేసారని అన్నారు.కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు ఎన్నో కష్టాలు, ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. మళ్ళీ ఇలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే ప్రశ్నించే గొంతుక బీఆర్ఎస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించుకోవాలని ప్రజలకు కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు.

## వనరులను తరలిస్తు ప్రజాధనాన్ని దోచుకునేది బిఆర్ఎస్ పార్టీ నాయకులే

### అవినీతి అక్రమాలు పాల్పడేది ఎవరో ప్రజలు గమనిస్తున్నారు



**ముత్తారం(జనంసాక్షి )**మండలం ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఎర్ర మట్టి, బండలు, వనరులను అక్రమంగా తరలిస్తు ప్రజాధనాన్ని దోచుకునేది బిఆర్ఎస్ పార్టీ నాయకులేనని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్టమధు అనుచరుడు పూదరి సత్యనారాయణ ఆదివారం యూట్యూబ్ ఛానల్ మైక్ పట్టుకొని నీతి సూక్తులు చెబుతున్నాడని ఓబిసి మండల అధ్యక్షుడు అల్లం కుమారుస్వామి అన్నారు. సోమవారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జడ్పి చైర్మన్ దగ్గర పని చేసిన అతనికి కనీసం ఆ భూమి ఎవ్వరిది అనే ఇంగిత కూడా లేకపోవడం సిగ్గు చేటని అన్నారు. ఖమ్మంపల్లి లోని గుట్టలు,బండలు, ఎర్ర మట్టి తీస్తున్న భూములు బీఆర్ఎస్ పార్టీకి చెందిన మహిళ గ్రామ శాఖ అధ్యక్షురాలు తో పాటు బీఆర్ఎస్ నాయకులవే అని దీనికి కాంగ్రెస్ పార్టీ కి ఎలాంటి సంబ ంధం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ పార్టీ కి చెందిన నాయకులు మట్టి, బండలు అమ్ముకుంటే దొంగే దొంగ అన్నట్టుగా అధికార పార్టీ ని మంత్రి శ్రీధర్ బాబు ను అనడం సరికాదని అన్నారు. బీఆర్ ఎస్ పార్టీ అధికారం లో ఉన్నప్పుడు ఇసుక క్వారీలకు పర్మిషన్ లు ఇచ్చారని ఆనాడే ఈ భూముల్లో ఎర్ర మట్టిని తీసుకు వెళ్లారని మీ తప్పులను కప్పి పుచ్చుకోవడం కోసం ఎదుటి వారిని నిందించడం సరికాదని అన్నారు. గత ప్రభుత్వం లో జడ్పి చైర్మన్ నువ్వు చేసిన అరాచకాలను కప్పి పుచ్చుకోవడరకోసం ఓ యూట్యూబ్ ఛానెల్ మైక్ పట్టుకొని జనాల్లోకి వస్తున్నావని నువ్వు నీ నాయకుడు చేసిన అన్యాయాలు ఇంకా ప్రజలు మరచిపోలేదని అన్నారు. జర్నలిజం ముసుగులో తప్పుడు ప్రచారాలు చేసే నీ వల్ల అసలైన జర్నలిస్ట్ లకు మచ్చ తెచ్చే విదంగా ఉందని అన్నారు. ఇప్పటికైనా మా నాయకుడు శ్రీధర్ బాబు పైన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపైన ఆ అసత్యపు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు బగ్గని మొగిలి, నాయకులు శం కర్, రాజేశం, , జగన్ తో పాటు తదితరులు ఉన్నారు.

## మే డే విజయవంతం చేయండి



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 (జనంసాక్షి)** వేములవాడ లోని సిఐటియు డివిజన్ కార్యాలయంలో సోమవారం పోస్టర్ ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎగ్మంటి ఎల్లారెడ్డి మాట్లాడుతూ138 వ మే డేను డివిజన్ పరిధిలోని కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం అశోక్ నాయకులు ఎర్రబెల్లి నాగరాజు, గణేష్ ,కుర్ర రాజశేఖర్, ముక్తికాంతం అశోకు,విమల పాల్గొన్నారు.

## శ్రీను బాబుకు ఆహ్వాన పత్రిక

### అందించిన గ్రామస్తులు



**ముత్తారం (జనంసాక్షి )** ముత్తారం మండలం మైదంబండ గ్రామంలో నిర్వహించిన పెద్దమ్మ తల్లి కొలుపు వేడుకల కార్యక్రమానికి శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శీను బాబును సోమవారం రోజున ముదిరాజ్ కులస్తులు ఆహ్వాన పత్రిక అందించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బియ్యని శివకుమార్, బూడిద శ్రీనివాస్, పందుల సంజీవ్, బియ్యని రాజబాబు తో పాటు గ్రామ పాల్గొన్నారు

## మేజిక్ రాజాకు 'సకల కళా ప్రవీణ' అవార్డు



**గోదావరిఖని, ఏప్రిల్ 22, (జనంసాక్షి):** ప్రముఖ కళాకారుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి మేజిక్ రాజా కీర్తి కిరీటంలో మరో కలికితురాయి చేరింది. సోమవారం ఆయన 'సకల కళా ప్రవీణ అవార్డు'ను అందుకున్నారు. శ్రీ క్రోధి నామ సంవత్సరాన్ని పురస్కరిం చుకొని వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ సోమవారం దుర్గా నగర్ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జాతీయ స్థాయి ఉగాది పురస్కారాలు-2024 కార్యక్రమంలో అతిథులుగా హాజరైన సింగరేణి ఆర్జీ-1 జిఎం చింతల శ్రీనివాస్, నక్షత్ర డెవలపర్స్ చైర్మన్లు కంపటి అనిల్, చిర్ర రాజు, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ కజాంపురం రాజేందర్, సంస్థ గౌరవాధ్యక్షుడు పెద్దంపేట శంకర్ గౌడ్, సంస్థ బాధ్యులు సురభి శ్రీధర్, సిహెచ్ కిషన్ రావు రాజాకు అవార్డును అందజేసి అభినందించారు. మేజిక్, మిమిక్రీ, వెంట్రిలాక్విజం, యాంకరింగ్ వంటి పలు కళలలో నిష్ణాతుడైన మేజిక్ రాజా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు ఇతర రాష్ట్రాలలోనూ తన కళా ప్రదర్శనలతో రాణిస్తూ ఎన్నో అవార్డులు పొందినందుకుగాను, రాజాను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కాగా రాజా అవార్డును అందుకోవడం పట్ల స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్, రామగుండం కళాకారుల సంక్షేమ సంఘం, రామగుండం యూట్యూబర్స్ అసోసియేషన్, నియర్ అండ్ డియర్, గోదావరి సరిగమలు సభ్యులు, కళాకారులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## అమ్మ చూపు ఇద్దరికి వెలుగులు

### తల్లి నేత్రాలను దానం చేసిన కుటుంబం

### సేకరించిన సదాశయ ఫౌండేషన్



**గోదావరిఖని, ఏప్రిల్ 22, (జనంసాక్షి):**ఆమె మరణించినా మరో ఇద్దరికి వెలుగులు ప్రసాది ంచారు. గోదావరిఖని తిలక్‌నగర్‌కు చెందిన రాంబుచ్చమ్మ(89) అనే వృద్ధురాలు అనారో గ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందింది. మృతురాలి నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అంధు లకు చూపును ఇవ్వొచ్చని కుటుంబ సభ్యులకు, స్వచ్ఛంద సంఘాల ముఖ్య సలహాదారులు దయానంద్ గాంధీ అవగాహన కల్పించారు. దింతో తల్లి నేత్రాలను దానం చేయడానికి కుమారులు, కోడళ్లు రాజయ్య-కనకతార, నారాయణ-మల్లక్క, కూతురు, అల్లుడు మెండే గౌరక్క-లింగయ్య ముందుకు వచ్చారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి ఆధ్వర్యంలో బుచ్చమ్మ నేత్రాలను, టెక్నీషియన్ అరిఫ్ సహకారంతో సేకరించి హైదరాబాద్ కు తరలించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడానికి బుచ్చమ్మ నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, రాష్ట్ర కార్యదర్శి భీష్మాచారి, కే.ఎస్.వాసు, జిల్లా అధ్యక్షుడు ఆరపెల్లి రాజమౌళి, ప్రతినిధులు సానా రామకృష్ణా రెడ్డి, నూక రమేష్, లగిశెట్టి చంద్రమౌళి, అన్నపూర్ణ, బోళ్ల చంద్రశేఖర్, రాజమౌళి, నూక రమేష్, చంద్రమౌళి, రాములు, కవిత, శశి కళ, శారదా, శంకర్ తదితరులు అభినందించారు. బుచ్చమ్మ మృతిపట్ల ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. విఫలమైందని ఆరోపించారు.

## డాక్టర్ కృష్ణమూర్తి కుటుంబానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడి పరామర్శ



**హుజూరాబాద్, ఏప్రిల్ 22 ( జనం సాక్షి) :** ప్రముఖ వైద్యులు డాక్టర్ ముక్క కృష్ణమూర్తి మను వడు, డాక్టర్ నవీణ్ స్వాతి దంపతుల కుమారుడు నివేశ్ ఆదివారం అమెరికాలోని అరిజోనా రాష్ట్రం ఫినిక్స్ ప్రాంతంలో జరిగిన కారు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి సోమవారం డాక్టర్ కృష్ణమూర్తి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివేశ్ మృతి వివరాలు తెలుసుకొని ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివేశ్ చిన్న వయసులో రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధాకరమని, తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు కౌన్సిలర్ వెంకట్ రెడ్డి, పట్టణ శాఖ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.